మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: మహిళా సాధికారతే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పునరుద్ఘాటించారు. సింహాద్రిపురం మండలంలో వైఎస్సార్ ఆసరా పథకం కింద నాల్గో విడత మంజూరైన పొదుపు సంఘాల మహిళలకు ఆయన బుధవారం చెక్కును అందజేఆరు. అదే విధంగా మండలంలోని బలపనూరు పొదుపు సంఘాల మహిళలు సుమారు రూ.5లక్షలు సీఎం రిలీఫ్ పండ్‌కు అంద జేశారు. అనంతరం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ మోములో చిరునవ్వు చూడాలన్నదే జగనన్న ఉద్దేశ మన్నారు. అందుకే 2019 ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నిలుపుకున్నా రన్నారు. జగన్ పాలనలో మహిళలందరూ స్వావ లంబన దిశగా పయనిస్తున్నా రన్నారు. బ్యాంక్‌ల నుంచి పొంది రుణాలను సద్వినియోగం చేసుకుని లబ్దిపొం దాలని ఆయన తెలిపారు. సక్రమంగా రుణాలు చెల్లించే డ్వాక్రా సంఘాలకు బ్యాంక్‌లు మరిన్ని రుణాలు

-2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 15, ఫిబ్రవరి 2024 8 పేజీలు

గిరిజన కుటుంబాలను ఇబ్బంది పెడితే సహించం

సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు హెచ్చరిక

విశాలాంధ్ర-పీలేరు:- కంభం వారి పల్లి మండలం మఠంపల్లి గ్రామపంచాయతీ లోని కలికిరి వాండ్లపల్లి లో నివాసం ఉంటున్న ఇల్లు లేని నిరుపేద గిరిజన కుటుంబాలను అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు, ఇబ్బంది పెడితే సహించేది లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు హెచ్చరించారు స్థానిక కలికిరి వాండ్లపల్లి లో గిరిజన కుటుంబాలతో నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో గిరిజన కుటుంబాల సంబంధించిన ప్రజలు, స్థానిక నాయకుడు సత్యం రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద గిరిజనుల కోసం అనేక దఫాలుగా సిపిఐ గా, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్యగా అనేక పోరాటాలు చేసామన్నారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ఎంపీ గారు సైతం, గిరిజనులు అండగా ఉన్నారన్నారు కానీ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు , ప్రభుత్వ అధికారులు, గిరిజనులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ వారిని అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఇక్కడ కొనసాగుతుందన్నారు వారి పాటికి వారు వారి గుడిసెల్లో ఉన్నా కూడా వారిని ఉండనివ్వకుండా ఒకపక్క పోలీసులు, మరో పక్క రెవెన్యూ అధికారులు రోజు మా మార్చి రోజు ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఇక్కడ ఉందన్నారు అర్హత ఉన్న వారందరికీ కూడా పక్క ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్న అందుకు విభిన్నంగా ఇక్కడ ప్రభుత్వ అధికారులు నడుచుకోవడం సిగ్గుచేటు అన్నారు గతంలో ఇక్కడ పని చేసిన కొంతమంది రెవిన్యూ అధికారుల తప్పిదాలు వల్ల ఇలాంటి పరిస్థితి ఇక్కడ కొనసాగుతుందన్నారు మండలంలో అనేక చోట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్న చలనం లేని రెవెన్యూ అధికారులకు గిరిజనులు రోడ్డు పక్కన గుడిసెలు వేసుకుంటే అంత ఉలిక్కి పాటు ఎందుకో తమకు అర్థం కాలేదు అన్నారు వెంటనే ఈ ఇల్లులే నిరుపేదలకు వారు గుడిసెలు వేసుకున్న చోటే ఇల్లా పట్టాల మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు ఇప్పుడు గుడిసెలు వేసుకున్న చోటే గతంలో ప్రభుత్వ అధికారులు చూపించిన స్థలమని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్, స్థానిక నాయకుడు సత్యం రెడ్డి, గిరిజనులు, చంగయ్య, వెంకటయ్య, చిన్న దొర, మంగమ్మ, సరోజమ్మ,గిరిజన కుటుంబాలకు సంబంధించిన వాళ్ళు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రత , కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు

కలెక్టర్ స్థల పరిశీలన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి... పోలింగ్ అనంతరం ఈవీఎంల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం అనువైన స్థలాన్ని ఎంపిక చేయటంలో గల అవకాశాలు, సాధ్యాసాధ్యాల అంశాలపై బుధవారం ఉదయం అధికారులతో కలిసి రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల మ్యాపులను, కళాశాల విస్తీర్ణం, కళాశాలలోని తరగతి గదులు, లేబరేటరీలు, మొదటి అంతస్తులో గల రూములను విస్తృతంగా కలియతిరిగి పరిశీలించారు. ఇందులో భాగంగా ఈవీఎంల భద్రత, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటుకు గల సాధ్యాసాధ్యాల అవకాశాలపై అధికారులతో చర్చించారు. కాలేజీకి సంబంధించిన పూర్తి

-2లో

టిడ్కో ఇళ్ల తాళాల పంపిణీ

మూడు మాసాల్లో మౌలిక వసతులు: ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక వసతుల కల్పనకు మరో మూడు మాసాలు సమయం పడుతున్న నేపథ్యంలో వాటి లబ్దిదారులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి గృహ తాళాలు అప్పగించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడ్కో గృహాలకు మంచినీటి సౌకర్యంలో భాగంగా ఓవర్‌హెడ్ ట్యాంకు, రోడ్ల నిర్మాణం వంటి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ప్రస్తుతం గృహాల్లోని పరికరాలు చోరీకి గురయ్యే అవకాశం ఉన్నందున వాటి రక్షణకు వీలుగా లబ్దిదారులకు తాళాలు అందజేస్తున్నామన్నారు. పేదలకు వైసీపీ ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరిందని భావిస్తే జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా మరోమారు ఎమ్మెల్యేగా తనను ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వినతి చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ, కమీషనర్ రామకృష్ణ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో మినరల్ వాటర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి కుటుంబానికి మినరల్ వాటర్ అందించాలన్న ఉద్దేశంతో కడప నగర శివారులోని వైయస్సార్ కాలనీ నందు వైసిపి నగర మహిళా అధ్యక్షురాలు టిపి వెంకటసుబ్బమ్మ నూతన వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని డిప్యూటీ సీఎం అంజద్ భాష, ఎమ్మెల్యే రవిరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ లు అన్నారు. బుధవారం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. నగర శివారు ప్రాంతమైన వైయస్సార్ కాలనీవారికి అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ ప్లాంట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నాయకులు జయచంద్ర రెడ్డి, ఐస్ క్రీం రవి, తోట కృష్ణ, సాయి దత్తతదితరులు పాల్గొన్నారు.

రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి..

ప్రత్యేక చర్యలు: చైర్మన్ పోలా

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలను తీసుకోవడం జరుగుతోందని రాజంపేట మున్సిపాలిటీ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం తన చాంబర్లో విశాలాంధ్రతో పలు అభివృద్ధి పనులపై మాట్లాడారు. ప్రధానంగా వర్షాకాలంలో పోస్ట్ ఆఫీస్, మార్కెట్ వద్ద పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు రూ తొమ్మిది లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయన్నారు. ఉస్మాన్ నగర్ లో రూ ఎనిమిది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, గడ్డి వీధి రూ 4.8 లక్షలు, కొలిమి వీధిలో రూ 4 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. వీటితోపాటు మరికొన్ని ప్రాంతాలలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా పైప్ లైన్ పనులు జరుగుతున్నాయన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానంగా రాంనగర్, బలిజ పల్లెలో రూ నాలుగు లక్షలతో త్రాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి మూడు కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు వెయ్యడం జరిగిందన్నారు. ప్రధానంగా రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సహకారంతో రానున్న రోజుల్లో మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అన్నారు.

చదువును ఎవరు దొంగలించలేరు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ప్రపంచ సృష్టిలో నాశనం కానిది చదువు అని, నశించనిది చదువు అని, ఎవరు దొంగలించలేనిది చదువు అని మిగతావన్నీ నశించేవని ఒంటిమిట్ట ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం దాది ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని ఉన్నత పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి పెద్ద ఎత్తున పూజలు చేసి పెద్ద ఎత్తున అలంకారాలతో సరస్వతిదేవిని అలంకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం దాది ఆంజనేయులు మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి అని అక్షరాల దేవత, విద్యాదేవత సరస్వతి అని ఆయన అన్నారు. మాఘమాసం శుక్లపక్షం పంచమి సందర్భంగా జరుపుకునే పండుగే వసంత పంచమి అని అంటారన్నారు. వసంత పంచమి సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తే అపారమైన జ్ఞానసంపద లభిస్తుందని విద్యాభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. వసంత పంచమి రోజున వేకువజామున లేచి స్నానాభిక్రతువులు తీర్చుకొని అమ్మవారికి పూజలు చేసి తెల్లటి వస్త్రాలు, పూలతో అలంకరణ చేసి పాలు, వెన్న మొదలైన పదార్థాలతో నివేదన చేయాలన్నారు. పిల్లలకు విద్యను ఆరంభం చేయాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు.

జగనన్న గృహాలకు 75శాతం రిజిస్ట్రేషన్ పూర్తి చేశాం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని వివిధ సచివాలయాల పరిధిలో ఉన్న జగనన్న గృహాల కు ఉచితంగా రిజిస్ట్రేషన్ 90శాతం పూర్తి చేశామని రాయ చోటి సబ్ డిజిటల్ అధికారి ఎం. గురుస్వామి బుధవారం తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా జిల్లా అధికారులకు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కి వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. సరస్వతి తల్లి అనుగ్రహం వల్ల విద్యార్థులు, రచయితలు, కవులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ కష్టపడి క్రమశిక్షణతో మంచి మంచి గ్రంథాలు చదివి ఎంతో ఉన్నత స్థానానికి వెళ్లడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఎంతో శ్రమ వల్ల పేద ప్రజలకు జగనన్న గృహాలు ఇచ్చారని ప్రతి ఒక్కరూ జగనన్న లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ తొందరగా చేపించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర- కాశినాయన : పెండ్లిమర్రి గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని ఇంటర్, పదవ తరగతి బాలికలకు బుధవారం వివేకానంద ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రీ తేజ సాయి నాగచరిత పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు బిజివేముల నాగేశ్వర్ రెడ్డి, ఉమా మహేశ్వరి లు ఈ కార్యక్రమానికి సహాయం చేశారన్నారు. దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. పరీక్షల పట్ల భయం విడనాడాలని సూచించారు. అనంతరం విద్యాలయంలో చదువుతున్న 65 మంది విద్యార్థినులకు పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, మెందర్లు, పౌచ్‌లు, హాల్ టికెట్ కవర్లు వంటివి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి, ఉపాధ్యాయునిలు ప్రభావతి, ప్రీతి, బేబి సరోజ, పద్మజ, భారతి, నారాయణమ్మ, మరియమ్మ, ఉమాదేవి, సంస్థ ప్రతినిధులు బొజ్జ ప్రసాద్, స్వర్ణ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

.. ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) అందించేందుకు సిద్ధంగా ఉంటాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసిన వైఎస్సార్ ఆసరా పథకానికి మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. జగనన్నను మరోమారు ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష ఉందన్నారు. రాష్ట్ర మహిళాలోకానికి వన్నె తెచ్చిన వైసీపీ ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూడు రాజధానుల ముచ్చట తీరిపోయినట్టేనా.! కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీకి మూడు రాజ ధానుల ముచ్చట తీరినట్టేనా అంటే ప్రజలు అవునం టున్నారని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ సమీప బంధువు వైవి సుబ్బారెడ్డి రాజధాని అంశంపై సం చలన వ్యాఖ్యలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశ మైందన్నారు. హైదరా బాద్‌ను ఉమ్మడి రాజధానికి మరికొంత కాలంపాటు కొనసాగించేలా కేంద్రాన్ని కోరుతామని వైవి సుబ్బారెడ్డి వ్యాఖ్యానిం చడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. 2019 ఎన్నికల కు ముందు అప్పటి ప్రతిపక్షనేత జగన్ అమరావతే రాజధాని అని తాను రాజధాని ప్రాంతంలోనే ఇల్లు నిర్మించుకున్నాని అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని తిరుపాల్‌రెడ్డి గుర్తు చేశారు. అధికారం చేపట్టిన తర్వాత రాజధాని నిర్మాణం విషయంలో జగన్ మాటమార్చారన్నారు. రాష్ట్ర నలుదిశాల అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలంటే ఆంధ్రప్రదేశ్ కు మూడు రాజధానులు అవసరమన్న అంశాన్ని తెరపైకి తీసు కొచ్చారన్నారు. ఇందులో కర్నూలు న్యాయరాజధాని, అమరావతి శాసన రాజధాని, విశాఖ పరిపాలనా రాజ ధాని అంటూ జగన్‌తో పాటు మంత్రు లు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు చెప్పుకొచ్చా రన్నారు. ఇప్పుడు రాజధాని అంశంపై వైవి సుబ్బారెడ్డి మనసులో మాట చెప్పార న్నారు. ఇంత వరకు ఆంధ్ర ప్రదేశ్‌కు రాజధాని లేదనే మాట వైసీపీ నాయకులు ఒప్పుకున్నట్టేనా అని ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల 9నెలల కాలానికి వైవి సుబ్బారెడ్డి నోట రాజధానిపై తేల్చిచెప్పడం రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురిచేస్తోందన్నారు. ఏపీ రాజధాని అమరావతి అని కాంగ్రెస్‌పార్టీ చెబుతూ వస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, అప్పుడు అమరావతి రాజధానిగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.

డా.తవ్వా వెంకటయ్యకు పౌర సన్మానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డా. తవ్వా వెంకటయ్య, అధికార భాషా సంఘం సభ్యులుగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా లలిత కళానికేతన్ వారి ఆధ్వర్యంలో ఖాజీపేట మండలం తుడుమలదిన్నె గ్రామంలో పౌర సన్మానం నిర్వహించారు. లలిత కళానికేతన్ అధ్యక్షులు వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి గారి తల్లి ఓబులమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13వ తేదీన సాహిత్య కళా రంగాలకు చెందిన ఒక ప్రముఖ వ్యక్తిని సత్కరించాలని నిర్ణయించినట్లు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి గారు తెలియజేశారు. ఈ సందర్భంగా తొలి ఏడాది ఓబులమ్మగారి జ్ఞాపకార్థం అధి కార భాషా సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్యను సత్కరించామని , ఈ ఆనవాయి తీ మునుముందు కూడా కొనసాగు తుందని ఆయన తెలియజేశారు. ఖాజీపేట మండలం తవ్వారుపల్లె వాసి డా.తవ్వా వెంకటయ్య చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం సభ్యులుగా నియమించబడ్డారని నియమించ బడిన తొలి రోజు నుండి నిరంతరాయంగా తెలుగు భాష అభివృద్ధి కోసం తెలుగు భాష అమలు కోసం కృషి చేస్తున్నాడని ఈ సందర్భంగా అతిథులు కొనియాడా రు. మూల పెద్ద ముని రెడ్డి మూల ఈశ్వర్ రెడ్డి , మూల చిన్న అయ్యవారు రెడ్డి, మూల శివారెడ్డి, స్వామి రెడ్డి, బాల సుబ్బారెడ్డి డా.నాగేశ్వరరావు తుడుమలదిన్నె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ దళిత నేత దామోదరం సంజీవయ్య

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దళిత కుటుంబం లో జన్మించి.. ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన దామోదరం సంజీవయ్య యావత్ భారత దేశానికే ఆదర్శం.. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ఇంచార్జి డిఆర్ఓ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ స్పందన హాలులో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103 వ జయంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జి డిఆర్ఓ శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిఆర్ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన నిష్కళంక, నిస్వార్థ, నిరడంబర నేత దామోదరం సంజీవయ్య అని ప్రశంసించారు. ఆయన జీవితం యావత్ భారతవనికే ఆదర్శం అన్నారు. ముందుగా ప్రత్యేక అతిథులు దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీవో వెంకట్రావు, డిఇఓ విజయ్‌కుమార్, డిసిహెచ్ఎస్ హిమ దేవి, డిప్యూటీ కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.

ఓటు హక్కు గురించి అవగాహన కార్యక్రమం



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని స్థానిక శ్రీ వీర బ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్) స్పెషల్ క్యాంప్ నిర్వహణలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముడియం గురు స్వప్న నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తెలుగుగంగ కాలనీ, జంగం రాజుపల్లె పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న గ్రామ ప్రజలకు ఓటు హక్కు మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్‌రెడ్డి, యోగివేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు 7రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్, శారద,, తులసి, వాలంటీర్లు పద్మావతి, నందిని, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఓబులవారిపల్లి : ఏపీ టూరిజం డైరెక్టర్, గంగాధర నెల్లూరు ఎన్నికల పరిశీలకులు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. పాపిరెడ్డి పల్లె లో గల జీవనజ్యోతి ఆనంద నిలయంలో సాయి కిషోర్ రెడ్డి, కొర్లకుంట ఉప సర్పంచ్ రూపేష్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఆనంద నిలయంలోని వృద్ధులు వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి ఆప్యాయంగా స్వీట్లు తినిపించి ఆనందం పొందారు.ఇదే సమయంలో మధ్యాహ్నం వృద్ధులు, వికలాంగులకు అన్నవితరణ కార్యక్రమం చేపట్టి వారితో కలిసి సహ బంక్తి భోజనం చేశారు. ఆనంద నిలయం అభివృద్ధికి దోహదపడే విధంగా చైర్మన్ కు నగదును వితరణ చేశారు. ఇదే సమయంలో ఆశ్రమానికి డైనింగ్ టేబుల్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలి పాపిరెడ్డి,సర్పంచులు జరుగు నారాయణ రెడ్డి, ఆళ్ళ ఈశ్వరయ్య, వైఎస్ఆర్ సీపీ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి,పాన్యం జయరామయ్య, వైఎస్ఆర్ సీపీ యువ నాయకులు గడ్డం వెంకటేష్,మారే సుకుమార్, రామ్ మోహన్,రవి ప్రేమ్ మరియు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మనక్ రాష్ట్ర స్థాయికి ఎన్నికైన గుండ్లూరు పాఠశాల విద్యార్థిని

విశాలాంధ్ర -రాజంపేట: ఈ నెల 12 వ తేదీన రాయచోటి జిహెచ్ఎస్ డైట్ రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ మానాక్ నందు గైడ్ టీచర్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు సంజీవ ప్రసాద్ ఆధ్వర్యంలో గుండ్లూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని యస్. గాయత్రి రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ విద్యార్థినిని అభినందిస్తూ భవిష్యత్తులో విద్యార్థులందరు కష్టపడి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశానికీ సేవ చేసి పాఠశాల కు,ఉపాధ్యాయులకు, తల్లిదం డ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది నాగ లక్ష్మమ్మ, కృష్ణంరాజు, కృష్ణాచారి, రాఘవులు, ప్రశాంతి, సుబ్రహ్మణ్యం, యశ్వంతి పాల్గొన్నారు.

...స్థల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి) సమాచారంతో ప్రతి గదిని గుర్తించగలిగేలా పేర్లతో సహ స్పష్టమైన మ్యాపును రూపొందించి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కాలేజీ యాజమాన్యంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సర్వే శాఖ జిల్లా అధికారి జయరాజ్, ఆర్అండ్బి ఈఈ సహదేవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, అసిస్టెంట్ డైరెక్టర్, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో వ్యక్తి ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర– రాయచోటిటౌన్: కలెక్టర్‌కు పలు మార్లు పిర్యాదులు చేసినా రాయచోటి మండల తహశీల్దార్ కార్యాలయంలో న్యాయం జరగడం లేదని మనస్తాపం చెంది పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పర్పడిన సంఘటన బుధవారం రాయచోటి లో చోటు చేసుకుంది. అర్షన్ అహ్మద్ అనే వ్యక్తి తన తండ్రి పేరు మీద వున్న భూములను రెవెన్యూ అధికారులు ఇతరులకు ఆన్లైన్ చేశారని మనస్థాపం చెంది బుధవారం మధ్యాహ్నం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నం చేసుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ప్రమాదం తప్పినట్లు అయింది. తన తండ్రి పేరుమీద వున్న భూములను రెవెన్యూ అధికారులు ఇతరులకు ఆన్లైన్ చేశారని, తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తన తండ్రి తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యా యత్నానికి పద్పడ్డాడు. అక్కడే వున్న పోలీసులు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. తనకు న్యాయం చేయాలని బాధితుడు ఉన్నతాధికారులను వేడుకుంటున్నాడు.

రామసముద్రం తహసిల్దార్‌గా శ్రీనివాసులు

విశాలాంధ్ర –రామసముద్రం: రామసముద్రం తహసీల్దార్ గా శ్రీనివాసులు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పని చేస్తున్న దైవరాజన్ ఎన్నికల్లో భాగంగా సిపిఎల్ కు వదిలేయ్యారు ఆయన స్థానంలో అనంతపురం జిల్లా నుండి శ్రీనివాసులు బదిలీపై వచ్చారు ఆయనను డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు ఆర్ ఐ నాగరాజ మండల సర్వే నాగరాజ వీఆర్వోలు జగదీష్ రెహ్మాన్ రఘు లు అభినందనలు తెలిపారు ఎన్నికల విధులను నిబంధన మేరకు నిర్వహిస్తామని తెలిపారు.

మిట్స్‌లో బ్లాక్ డే

విశాలాంధ్ర– మదనపల్లె: మదన పల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె నందు నేషనల్ క్యాడెట్స్ కాప్స్ ఎన్.సి.సి. వారు "బ్లాక్ డే" ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామనాథన్ మాట్లాడుతూ మన దేశంలో భారతీయ సైనికులపై జరిగిన పుల్వామా దాడికి నిరసనగా ఈ బ్లాక్ డేను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా లో కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) సైనికులు, ఒక ఉగ్రవాది మరణించారు. ఈ దాడులకు నిరసనగా భారత ప్రభుత్వం పుల్వామా దాడిలో చిరస్మరణీయులైన భారతీయ సైనికుల ఆత్మశాంతి కోసం ఈ బ్లాక్ డే ను నిర్వహిస్తూనట్లు గా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు మరియు ఎన్.సి.సి. క్యాడెట్స్ సైనికుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాలపాటు మౌనం మరియు క్రొవత్తుల ప్రదర్శన చేసినారు. ఈ కార్యక్రమంలో ఏం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, ఎన్.సి.సి. లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్, ఎన్.సి.సి. క్యాడెట్స్, పాల్గొన్నారు.

వైసిపి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి: చైర్మన్

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేయనున్న వైసిపి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వైఎస్సార్ ఆడిటోరియం లో నిర్వహించే సమావేశానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైసీపీ నేత మదన్‌మోహన్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. వీరి అధ్యక్షతన జరిగే ఆత్మీయ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, మాజీ ప్రతినిధులు, అనుబంధ సంఘాలు, సచివాలయ కన్వీనర్లు, ట్రేడ్ యూనియన్, యువజన విభాగం, బూత్ కమిటీ తదితరులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

గుట్టపల్లె వీరాంజనేయ స్వామి ఆలయాన్ని..

ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర– రాయచోటి: గుట్టపల్లె వీరాంజనేయ స్వామి ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం సంబేపల్లె మండలం గుట్టపల్లె లో రూ1.19 కోట్ల ఏ ఐ ఐ డి నిధులతో గుట్టపల్లె రామకృష్ణారెడ్డి నగర్–శ్రీ వీరాంజనేయ దేవస్థానం చారిత్రాత్మక కట్టడం వరకు నిర్మించిన పద్మావతమ్మ రహదారి ప్రారంభంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి,క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమీషన్ బోర్డ్ మెంబర్ నిర్మల,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంఎల్ఏ కు చిదంబర్ రెడ్డి జ్ఞాపికను అందచేశారు. కడియాల వాండ్లపల్లె కు చెందిన రెడ్డెమ్మ మనుమ రాలి కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మహిమలు గల గుట్టపల్లె వీరాంజనేయ స్వామి ఆలయం దిన దినాభివృద్ధి చెందుచుండడం హర్షణీ యమన్నారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఆలయ అభివృద్ధికి సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకట రమణ నాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి,మాజీ ఎంపిటిసి సుధాకర్ నాయుడు, ఉప సర్పంచ్ లక్ష్మీదేవి,రాళ్లపల్లె రవీంద్రనాయుడు, దండు నరసింహా రెడ్డి,ఎంఎస్ నాయుడు, కంబెళ్ళ ఆంజనేయులు, నారా శ్రీనివాసులు నాయుడు, నారా సిద్దయ్య నాయుడు,కోట ఆంజనేయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

విశాలాంధ్ర– మదనపల్లి: దేవతా నగర్ నాలుగవ రోడ్లో ఉన్నటు వంటి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల యందు నేడు ఘనంగా వసంత పంచమి వేడుకలు సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో జరిగినది. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందం గారు కోశాధికారి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు గారు జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు సరస్వతీ పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్థలో నిరాధారణ గురైన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిరంతర దాతలైనటు వంటి డాక్టర్ సాయి కిషోర్ వసంత పంచమి వేడుకలు గాను 100 నోటు పుస్తకాలను వితరణ చేశారు అదే విధంగా రిటైర్డ్ సూపరింటెంట్ రామకృష్ణారెడ్డి గారు వెయ్యి రూపాయలు విలువ చేసే పలకలనువితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ పాటలు పాడి అందరిని ఆకట్టుకున్నారు. ఈ వసంత పంచమి వేడుకల్లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ గారు అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు గారు కోశాధికారి పీ గిరిజం మల్ గారు జనరల్ సెక్రెటరీ ఏ కవిత రాణి గారు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు

రాయలసీమ జిల్లాల్లో మొదటి జాతరకు తరలిరండి

జాతర ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర–మదనపల్లె రూరల్: రాయలసీమ జిల్లాల్లో మొట్టమొదటి జాతరగా జరిగే మదనపల్లె మండలం ,సిటిఎం (చిన్న తిప్ప సముద్రం. నల్ల వీర. గంగాభవాని జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. బుధవారం ఆలయ కమిటీ సభ్యులు, సిటిఎం సర్పంచ్, స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఆనంద్పార్థ సారథి, వైయస్సార్సీపి నాయకులు వెలుగు చంద్ర, కమిటీ సభ్యులు పోగాకు వీర ప్రతాప్, ఎర్ర శివారెడ్డి, రూపేష్ దేవ రాయల్, స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సిటిఎం గంగ జాతర ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది రాయలసీమ జిల్లాలోనే మొట్టమొదటి జాతరగా సిటిఎం గంగ జాతర జరుగుతుందన్నారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్దికి ఎక్కారన్నారు. సిటిఎం 1,2, కొత్త వారి పల్లె, దుబ్బిగానే పల్లె తదితర పంచాయతీలలోని, దాదాపు 120 గ్రామాల ప్రజలు అమ్మవారికి దీలు బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 24వ తేదీ శనివారం మూలవిరాట్టుకు పంచా మృతాభిషేకంతో జాతర ప్రారంభమవుతుందన్నారు. 25వ తేదీ సిద్దుల భుక్తి – అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు 26వ తేదీ సోమవారం రాత్రి తిరుణాల అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరుగుతుందన్నారు. 27వ తేదీ మంగళవారం పగలు తిరుణాల, కల్లి పాటు, అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. 28వ తేదీ దోపు తిరణాల తో అమ్మవారి జాతర మహోత్సవాలు ముగుస్తాయన్నారు.

ఎద్దుల పరుష : జాతర ముగిసిన వెంటనే మరుసటి రోజు మార్చి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు పెద్ద ఎత్తున ఎద్దుల పరుష జరుగుతుందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పశువులు ఇక్కడికి తరలిస్తారని చెప్పారు. చాందిని బండ్ల ఎత్తు 15 అడుగులకు మించకూడదు : సిటిఎం గంగజాతర సందర్భంగా వివిధ గ్రామాల నుంచి భక్తులు ఏర్పాటు చేసుకొని చాందిని బండ్ల ఎత్తు 15 అడుగులకు మించి ఉండకూడదని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. రైల్వే గేట్ వద్ద 25 వేల కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన విద్యుత్ వైర్లు ఉన్నాయని, చాందిని బండ్ల ఎత్తు పెరగడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, భక్తులు ఈ విషయం గమనించాలని కోరారు.

అన్నార్తుల ఆకలి తీరుస్తున్న ఫుడ్ బ్యాంక్ సేవలు

విశాలాంధ్ర– మదనపల్లి : పట్టెడు ఆహారం కోసం ఎన్నో ఆకలి కడుపులు ఎదురుచూస్తూ ఉన్నాయి.నిరుపేదలు, అభాగ్యులు,అన్నార్తుల ఆకలి తీర్చడానికి పుల్వామా ఘటన లో అమరులైన దేశ సైనికుల జ్ఞాపకర్ధంగా మదనపల్లి ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్ ఎంతో మంది ఆకలి తీరుస్తుంది.నేటితో ఫుడ్ బ్యాంక్ సేవలు నాలుగేళ్లు పూర్తి కావడంతో హెల్పింగ్ మైండ్స్ బృందం ఫుడ్ బ్యాంక్ లో ఆహారం అందుబాటులో ఉంచారు.ఈ సంధర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ పుల్వామా ఘటన లో అమరవీరుల జ్ఞాపకర్ధంగా ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్ ఎంతో మంది ఆకలి తీర్చడం చాలా ఆనందంగా ఉందని,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు,మదనపల్లి %ఆ% చుట్టూ పక్కల ప్రాంతాల వారు పుట్టినరోజు,శుభకార్యాలు సమయంలో ముందుకు వచ్చి అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఫుడ్ బ్యాంక్ లో ఆహారం అందుబాటులో ఉంచుతూ తమ గొప్ప మనసును చాటుకున్నారు అని,ఫంక్షన్లలో ఆహారం మిగిలిన వృధా చేయకుండా ప్యాక్ చేసి ఫుడ్ బ్యాంక్ లో ఉంచితే కొంతమంది ఆకలి తీర్చవచ్చు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఇలియాజ్,పవన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రామస్వామిపల్లి ఎస్టీ కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర–కడప : సిద్దవటం మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రామస్వామిపల్లి ఎస్టీ కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ మురాషావలి తెలిపారు. ఇటీవల రామస్వామిపల్లి ఎస్టీ కాలనీ వాసులు తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఆధార్, రేషన్ కార్డులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ మురాషావలి బుధవారం రామస్వామిపల్లి ఎస్టీకాలనీని సందర్శించారు. ఎస్టీ కాలనీ వాసులు తమ పిల్లలకు వివాహాలు అయి ఉన్నాయని వారికి ఇండ్ల స్థలాలు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేవన్నారు. ఒకే ఇంటిలో ఉమ్మడి కుటుంబాలు నివసిస్తున్నామని తమకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.నెట్ వర్క్ లేని కారణంగా ఫోన్లు సరిగా పనిచేయ వని విన్నవించారు. పక్కా గృహాలు మంజూరు చేసేందుకు ముందుగా చర్యలు తీసుకుంటామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో 50 కుటుంబాలు చేరిక

అందరికీ సముచిత స్థానం: నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని పెద్దలపాడు గ్రామ మాజీ సర్పంచులు భూమిరెడ్డి శివారెడ్డి, పార్వతమ్మ తో పాటు సుమారు 50 కుటుంబాలు బుధవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి నియోజకవర్గ పార్టీ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చది పి రాళ్ల భూపేష్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భముగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి చెందుతుందని నియోజక వర్గం నుండి భూపేష్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే ప్రజా సమస్యలకు సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందని గుర్తు చేశారు. అలాగే తెదేపా ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోని పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూరుతుందని భావించి తెదేపాలో చేరామన్నారు. భూమేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోని పాతవారితోపాటు నూతనంగా చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ శ్రమించడం ద్వారా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారు బాల గంగిరెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, రామాంజనేయులు, ప్రసాద్, వెంకటనారాయణ రెడ్డి, గంగిరెడ్డి, గంగాధర్ రెడ్డి, మల్లికార్జున, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటేష్, సుబ్బారెడ్డి, శివరాం రెడ్డి, శ్రీదేవి, లక్ష్మీ దేవి, రామ్మోహన్ రెడ్డి పాటు వాళ్ళ కుటుంబాలు ఉన్నాయి కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణారెడ్డి బాల గంగిరెడ్డి, మహేష్ రెడ్డి, వెంకట మోహన్ రెడ్డి, రామిరెడ్డి, శివశంకర్రెడ్డి, పార్టీ మండల బాధ్యులు మోహన్రెడ్డి, యర్రగుంట్ల పట్టణమాజీ బాధ్యులు కె. శ్రీనివాసులురెడ్డి, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు భూపేష్కు ఘనస్వాగతం లభించింది. పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది హారతులు ఇచ్చారు. తేనీటి విందు ఏర్పాటు చేశారు.

సంక్షేమ పథకాల కోసం కార్మికుల వివరాలు నమోదు

విశాలాంధ్ర-పులివెందుల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం సెప్టిక్ ట్యాంక్ను శుభ్రపరచే కార్మికులు, వారి కుటుంబ వివరాలను సేకరించినట్లు మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యక్రమంలో బుధవారం నమస్తే కార్యక్రమం నిర్వహించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నేషనల్ యాక్షన్ ఫర్ మెకైనైజ్డ్ఆఫీషన్ ఎకో సిస్టమ్ (నమస్తే) ప్రత్యేకించి వివరాలను తీసుకున్నా మన్నారు. కార్మికుల జీవన భద్రతతో పాటు ఉపాధి కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఆయుష్మాన్ భారత్ నమోదు కాబడిన కార్మికులకు రెట్టింపు వైద్యసహాయం, కార్మికుల పిల్లలు చదువులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్కాలర్షిప్ లు పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నమస్తే ప్రోగ్రామ్ నోడల్ అధికారి మురళీధర్, వాటిడేటర్ కృష్ణార్జునరెడ్డి, శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి మండల తహసిల్దారుగా కుమార్ స్వామి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లి తహసిల్దారుగా కుమార స్వామి బుధవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తహసిల్దార్ ల బదిలీలు విధితమే. ఈ మేరకు లక్కిరెడ్డిపల్లిలో పనిచేస్తున్న ఉదయ్ శంకర్ రాజు చిత్తూరు జిల్లా కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూలు జిల్లాకు చెందిన కుమార్ స్వామి లక్కిరెడ్డిపల్లి తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, మరణించిన ఓటర్ల తొలగింపు, సవరణలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ రెడ్డన్న, ఆర్ఐ సమ్మత్ ఖాన్, సర్వేయర్ కరిముల్లా, మరియు వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

21న మండల ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర- కడప : సిద్దవటం మండల ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ఉమా మహేశ్వర్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరవ్వాలన్నారు. సంబందింత శాఖల అధికారులు ప్రగతి నివేదికతో రావాలని కోరారు.

అమరవీరులకు నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు బుధవారం కె ఎస్ ఆర్ ఎమ్ విద్యార్థులు అమరవీరులకు నివాళులర్పించారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామా ప్రాంతంలో దేశం కోసం పోరాడుతూ అసువులు బాపి వీరమరణం పొందిన అమర జవానులకు కె.ఎస్.ఆర్.ఎం కళాశాల విద్యార్థులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఇది చాలా దురదృష్టకరమైన, హేయమైన చర్యగా అభివర్ణిం చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సందర్భంగా కళాశాల వందల మంది విద్యార్థిని, విధ్యార్థులు, కొప్పర్తి నుండి కే.ఎస్. ఆర్.ఎం కళాశాల వరకు ర్యాలీ లో పాల్గొని జై జవాన్, అమర వీరుల అమర్ రహే అనే నినాదాలతొ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ లో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ జె. సురేష్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరించారు.

ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక క్యాంప్లో పాల్గొన్న విద్యార్థులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సమాజ సేవలో భాగంగా కె ఎస్ ఆర్.ఎం కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఏడు రోజుల ప్రత్యేక క్యాంపులో బుధవారం నాలుగవ రోజున కొప్పర్తి గ్రామంలో కళాశాల విద్యార్థులు ఆరోగ్య స్థితిగతులు, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమానికి స్టెప్ ఆఫీస్ అధికారి పి.సుబ్బ రాయుడు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ కళాశాల విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో ముందు ఉండడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే.చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్ , విద్యార్థులను అభినందిస్తూ ముమ్ముందు మరిన్ని సామాజిక కార్యక్రమాల నిర్వహించాలని విద్యార్థులను ఆకాంక్షించారు.

ఘనంగా సంజీవయ్య జయంతి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ దామోదరం సంజీవయ్య103వ జయంతిని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ అసలు సిసలైన కాంగ్రెస్వాది సంజీవయ్య అన్నారు. నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో అమర్, బద్రి, డాక్టర్ సుబ్రమణ్యం, రాఘవయ్య, వెంకటేసు, మహబూబ్బాషా, సుబ్బరాయుడు, బాలం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో పద్దెనిమిదేళ్లు

విశాలాంధ్ర-వీరబల్లి : వీఆర్డీఎస్ సంస్థ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందచేశారు. వీఆర్డీఎస్ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. తమ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులకు, నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఋణపడి ఉంటామన్నారు. గత 10 సంవత్సరాలుగా సంస్థ ద్వార ఎస్టీకేఆర్ డిగ్రీ కళాశాల నిర్మించి పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందచేస్తున్నామన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా ఆసరా లేని వృద్ధుల సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి తమ దృష్టికి తీసుకువస్తే ఆదుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్పన, రెడ్డెమ్మ, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి దశ, దిశ మారుతోంది

అధునాతన హంగులతో జెడ్ పి కార్యాలయ నిర్మాణం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా అభివృద్ధిలో మరో ముందడుగు జిల్లా పరిషత్ కార్యాలయ భవన సముదాయ నిర్మాణానికి భూమి పూజ లో భాగముగా గౌరవ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి గౌరవ జెడ్ పి చైర్మన్ శ్రీ ఆకేపాటి అమరనాథ రెడ్డి లు పాల్గొనడం అయినది . బుధవారం ఉదయం రాయ చోటి పట్టంములోని సుండుపల్లె రహదారి మార్గంలో టిడ్కొఇళ్ళు- కస్తూర్బా పాఠశాల సమీపంలో జిల్లా పరిషత్ కార్యాలయ భవన సముదాయ నిర్మాణానికి జరిగిన భూమి పూజలో ముఖ్య అతిధులుగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా కేంద్రమైన తరువాత రాయచోటి లో అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుచున్నా యన్నారు. జిల్లా ఏర్పడి ఇరవై నెలలు అవుతోంద న్నారు. పలు శాశ్విత కార్యాలయాల భవన నిర్మాణాలు ఇప్పటికే పూర్తి అయ్యాయని, మరికొన్ని పనులు ముమ్మరంగా జరుగుచున్నాయన్నారు. జెడ్ పి కార్యాలయ భవన సముదాయ నిర్మానాలను 11 ఎకరాలలో చేపడుతున్నా మన్నారు. జెడ్ పి చైర్మన్ ఆకెపాటి అమర నాథ రెడ్డి సహకారంతో రూ 1.20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, చిత్తూరు జెడ్ పి నుంచి మరో కోటి రూపాయల నిధుల మంజూరుకు కృషిచేస్తున్నామన్నారు. పెద్ద సభాభవనం, క్యాంపు ఆఫీసు, ప్రహరీ గోడ తదితర నిర్మాణాలను చేపడతామన్నారు. ఇటీవలనే ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కు రూ 100 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవు తాయన్నారు. పట్టణం నాలుగుదిశలు అభివృద్ధి చెందుతోందన్నారు. ముందు చూపుతో ,భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాల నిర్మానాలకు, అభివృద్ధి పనులుకు వందలాది ఎకరాల భూములను కేటాయించడం జరిగింద న్నారు. ప్రభుత్వ భూములను ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టామన్నారు. జిల్లా కేంద్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. స్టేడియం, రహదారుల విస్తరణ, వంద పడకల ఆసుపత్రి, ఆర్ టి సి బస్ స్టాండ్ విస్తరణ, రైతు బజార్, టి టి డి కళ్యాణ మండపం, ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డి ఎస్ పి కార్యాలయం , మున్సిపల్ సభా భవనం , శిల్పారామం, నగరవనం తదితర అభివృద్ధి పనులు ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. గౌరవ సీఎం జగన్మోహనరెడ్డి , గౌరవ ఎంపీ మిథున్ రెడ్డి ల సహకారంతో నియోజక వర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయ న్నాని, ఈ సందర్భం గా గౌరవ సీఎం జగన్ మోహన్ రెడ్డి, గౌరవ ఎంపీ మిథున్ రెడ్డి ,సీఎం ప్రత్యేక కార్యదర్శి ధనంజయ రెడ్డి లకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి: జెడ్ పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి: జెడ్ పి కార్యాలయ భవన సముదాయ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గౌరవ జెడ్ పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి సూచించారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో జిల్లా కేంద్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి.సి ఈ ఓ,సుధాకర్ రెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలుసుబ్బారెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, జెడ్ పి టి సి లు వెంకటేశ్వర రెడ్డి,మాసన వెంకట రమణ, ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్,ఎంపిపి లక్కిరెడ్డిపల్లి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, పల్లపు రమేష్,వైస్ ఎంపిపి లు మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా సంఘ సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, వడ్డీ వెంకట రమణా రెడ్డి, వి ఆర్ విద్యా సంస్థల అధినేత వి ఆర్ రెడ్డి, పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో ఏపీజేఏసీ పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆ మేరకు భోజన విరామ సమయంలో తహశిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలింగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పట్టించుకోలేద న్నారు. ఈ విషయమై తాము ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో అనేకమార్లు నిరసనలు వ్యక్తంచేసినా ప్రభుత్వానికి చీమకుట్టి నట్లుగా కూడా లేదన్నారు.ప్రభుత్వం ఇలాగే తమ సమస్యలు పరిష్కరించకుండా మొండి వైఖరి అవలంబిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, రీజియన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనరసింహా, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి దేవికి పూజలు

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేటలోని డిబివిన్ పల్లి ప్రాథమిక పాఠశాల నందు వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పిల్లలందరి చేత పుష్పాలు తో అమ్మవారిని పూజించి సరస్వతి దేవి శ్లోకం పిల్లలచేత పట్టించి అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సరస్వతి దేవి కృపా కటాక్షాలు మన పైన ఉంటే అన్ని అందరి కృపాకటాక్షాలు ఉన్నట్టే ఎందుకంటే అన్నిటికన్నా ముఖ్యమైనది జ్ఞానం మనకు ఏనుగులతో కూడిన జ్ఞానాన్ని సమపాధిం చుకుంటే జీవితంలో ఉన్నత స్థితికి ఎదగచ్చని చదువులు తల్లి సరస్వతికి ప్రతినిత్యం నమస్కరించి అమ్మవారి యొక్క శ్లోకం పట్టించుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. చదువులు బోధించే విద్యాలయాల్లో సరస్వతీదేవి నిలయమై ఉండాలని ఉద్దేశంతో రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో డిబివిన్ పల్లి పాఠశాలలో మందరం రాచపల్లి పాఠశాలలో అమ్మవారి విగ్రహాలు ప్రతిష్టించి ఆలయాలను తన సొంత ఖర్చులతో నిర్మించడం జరిగిందని పోతుకుంట రమేష్ నాయుడు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో చంద్రారెడ్డి, పరిమళా, మాదాలస,పాల్గొన్నారు.

వైసిపి అసమ్మతి నేతల ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దటూరు: మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో వైసిపి అసమ్మతి నేతలు కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి 13వ వార్డ్ కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష, ఐదవ వార్డు కౌన్సిలర్ వంశీధర్ రెడ్డి, రాజుపాలెం నాయకులు భాస్కర్ లు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రచారం చేశారు. కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేకు టికెట్ కేటాయిస్తే పార్టీ నష్టపోతుందని వైసీపీ అధిష్ఠానం గుర్తించి సరైన నాయకులకు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. లో వైసిపి అధిష్ఠానం తనకు టికెట్ కేటాయిస్తే పోటీ సిద్ధంగా ఉన్నాను అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిస్థితులు సీఎం జగన్మోహన్ రెడ్డికి తెలుసని ఆయన అన్ని రకాలుగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏపీ జెఏసి ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏపీ జెఏసి రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని ఏపీ జెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ జి హృదయ రాజు ఏపీ జెఏసి కడప జిల్లా చైర్మన్ బి శ్రీనివాసులు జిల్లా కన్వీనర్ డి రవికుమార్ జిల్లాలోని ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక పెన్షనర్లకు పిలుపు ఇవ్వడం జరిగింది. బుధవారం స్థానిక నీటిపారుదల శాఖ కార్యాల ఆవరణలో ఏపీ జెఏసి కడప జిల్లా చైర్మన్ బి శ్రీనివాసులు అధ్యక్షతన నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏపీ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీ జి హృదయ రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడు తూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను అదేవిధంగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఇంతవరకు మలుపరచుకుపోవడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు అదేవిధంగా పిఆర్సి కమిషనర్ నియమించినప్పటికిని ఇంతవరకు పి ఆర్ సి కి సంబంధించిన పని మొదలు కాకపోవడం ఆశ్చర్యమని నివేదిక ఆలస్యమవుతున్నందున పెరిగిన ధరల అనుగుణంగా 30% అయ్యారు ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈనెల 12వ తేదీన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వము సమస్యలను పరిష్కరిస్తుందని ఆశించినప్పటికిని చర్చలు విఫ్లవడం ఏపీ జెఏసి ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగిందని అన్నారు ప్రభుత్వం యొక్క లెక్కల ప్రకారమే 20వేల కోట్ల ఆర్థిక బకాయిలను తక్షణమే తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈనెల 15 16 తేదీలలో భోజనం విధానం సమయంలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేయాలని అదే విధంగా 17వ తారీఖున తాలూకా స్థాయిలో ర్యాలీలు మరియు ధర్నా చేపట్టాలని అదేవిధంగా 25వ తారీఖున జిల్లా స్థాయిలో ర్యాలీలు మరియు ధర్నా పెద్ద ఎత్తున చేయాలని ఆయన పిలుపునిచ్చారు అప్పటికి ప్రభుత్వం సమస్యల పట్ల స్పందించకపోతే 25వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి పెద్ద ఎత్తున చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏపీ జేఏసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి.శ్రీనివాసులు శైలేశ్వర్ రెడ్డి భూషణం పద్మనాభరావు క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు కాటమయ్య జానకి కమల్ భాష ఏపీటీఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు ఏపిటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ రాళ్లపల్లి అబ్బుల్లా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లె తాలూకా ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు బలరామరాజు పేర్కొన్నారు బుధవారం లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు పెన్షనర్లు ఉద్యోగస్తుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల డిమాండ్ పరిష్కరించాలన్నారు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు రావాల్సిన బకాయిలు ప్రభుత్వ వెంటనే విడుదల చేయాలన్నారు అలాగే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులేషన్ సమాన పనికి సమాన వేతనం సమస్యలు పరిష్కరించాలన్నారు పెన్షన్లకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం తాసిల్దార్ కుమారస్వామికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎన్జీవో ఉపాధ్యక్షుడు దేవదానం పెన్షనర్ల సంఘం తాలూకా అధ్యక్షులు వెంకటరమణ ఎన్జీవో నాయకులు సాహెబ్ రహీం వెంకటేష్ డిటి రెడ్డయ్య వీఆర్వోలు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు

ఘనంగా దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కీర్తిశేషులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య 104వ.జయంతి వేడుకలు పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. సంజీవయ్య ఖాళీ సమయాల్లో తెలుగులో సాహిత్య వ్యాసాలు, కవిత్వం రాశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, సూర్యుడు, వేణుగోపాల్, ఆఫీస్ కార్యదర్శి సుధాకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

16న అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ రాయలసీమ స్థాయి సమావేశం: రాయలసీమ జిల్లాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు 16వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 గంటలకు అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ప్రత్యేక సమావేశం ఉంటుందని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు విలేకరుల సమావేశంలో తెలిపారు. పైన తెలిపిన కడప జిల్లాకు సంబంధించిన వారం దరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న వారు నగర అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి, పిసిసి డెలిగేట్ పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ధ్రువ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపుపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సహించం

విశాలాంధ్ర-బద్వేల్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఏపీ జేఏసీ బద్వేలు తాలూకా కన్వీనర్ టి.నరసింహారెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సి.రామచంద్రారెడ్డి లు హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని, 12వ పిఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో బద్వేలు తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి బద్వేల్ మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టి.నరసింహారెడ్డి, సి.రామచంద్రారెడ్డి లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల జగన్ సర్కార్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లిస్తామని, తాము అధికారంలోకి వచ్చిన వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను నట్టేట ముంచారని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒరిగిందేమీ లేదన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పి సిపిఎస్ కంటే దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని అమలు చేశారన్నారు. ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతాల్లో కోత విధించి చరిత్రకెక్కిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించకపోగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ములను సైతం ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం కాజేసి తమ అవసరాల కోసం వాడుతుందని ఆరోపించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ, పిఆర్సీ, సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్మెంట్ తదితర బకాయిలను సంవత్సరాల కాలంగా చెల్లించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. గత ఏడాది జులై మాసం నుండి నూతన పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నా, కమిషన్ ను నియమించి చేతులు దులుపుకున్నారే తప్ప విధివిధానాలు రూపొందించి, అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఒకపక్క ఉద్యోగులను అడుగడుగునా వంచిస్తూనే మరో ప్రక్క తమది ఉద్యోగుల పక్షపాతి ప్రభుత్వమని ప్రభుత్వ పెద్దలు ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం వద్ద తాము దాచుకున్న సొమ్ముల కోసం కూడా ఉద్యోగులు ఎదురుచూడాల్సి రావడం దుర్మార్గమన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలకు పిలుపునిచ్చి నప్పుడల్లా రాష్ట్ర ప్రభుత్వం సంఘాలను చర్చలకు పిలిపించి "చాయ్ బిస్కెట్లు" సమావేశం నిర్వహిస్తున్నదే తప్ప సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించాలన్నారు. దీంతోపాటు పెండింగ్ డిఏ లను చెల్లిం చాలని, 12వ పిఆర్సీని అమలు చేయాలని, అంతవరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటం మరింత తీవ్రతరమవుతుందని, అందుకు ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షులు ఆర్.అమర్నాథరెడ్డి, ఉపాధ్యక్షులు బి.మల్లికార్జునరావు, ట్రెజరర్ వి.శివ రామిరెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు డాక్టర్.మీనాక్షి రెడ్డి, సెక్రటరీ కత్తి బ్రహ్మయ్య, ట్రెజరర్ సి.గంగన్న, యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, ఎస్టీయూ బద్వేల్ మండల అధ్యక్షులు ఎస్.రమేష్ రాజా నాయకులు పిచ్చయ్య, ఎం.క్రిస్టఫర్, శ్రీరాములు పాల్గొన్నారు.

సమ్మె ఒప్పంద జీవోలను, హామీలను అమలు చేయాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమావిళ్ళ సుబ్బారాయుడు

విశాలాంధ్ర-మదనపల్లి :మునిసిపల్ కార్మికుల 16 సమ్మె కాలపు ఒప్పందాలు ,జీవోలు తక్షణమే అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అను బంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమావిళ్ళ సుబ్బారాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం మాజీ మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి అతిథిగా హాజరైన సుబ్బారాయుడు మాట్లాడుతూ శానిటేషన్ క్లీన్ వర్కర్స్ కి 21,000, 24,500 జీతాల జీఓలు, సంక్షేమ పథకాలు, మొత్తం మున్సిపల్ కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ 75000, ఎక్స్ గ్రేషియో, మట్టి ఖర్చులు తదితర జీఓలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని కోరారు.సమ్మె ముగిసి నెల రోజులు గడుస్తున్నా నేటికీ వేతనాలతో సహ ఇతర జీవోలు జారీ చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే నివారించి జీవోలు జారీ చేయాలని కోరారు. అలాగే సమ్మె కాలపు జీతం చెల్లింపుకు సంబంధించి కొన్ని చోట్ల మున్సిపల్ కమిషనర్లు 17 రోజులు పని చేయాల్సిందే అనే నిబంధన విధించడాన్ని నివారించాలని కోరారు.పట్టణ నగరాలలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లి పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రస్తుతపు కమిటీ పూర్తిగా రద్దు చేసి, నూతనంగా కన్వీనర్ గా ఎస్ మస్తాన్ ను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,దేవా, మస్తాన్, నాగరాజు, పృథ్వీ రాజ్, గోపాల్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్ల కాల్వ సమస్యను పరిష్కరించిన సర్పంచ్

విశాలాంధ్ర- పీలేరు : పట్టణంలోని శివాలయం వెనుక ఉన్న 30 సంవత్సరాల కాలువ సమస్యను పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ పరిష్కరించారు.ఈ ప్రాంతంలోని కాలువలోని మురికి నీరు ఎటు పోకుండా శివాలయం ప్రహరీ గోడకు ఆనుకుని ఉండడంతో అక్కడ మురికి నీరు పేరుకు పోయి ఎక్కడికక్కడ రోడ్లపైకి మురికి నీరు రావడంతో వచ్చి పోతున్న భక్తులకు శివాలయం వెనుక వీధిలో కాపురం ఉన్నటువంటి ప్రజలకు ఇబ్బందిగా మారడంతో తక్షణమే స్పందించి ఈ సమస్యను సునాయసంగా పరిష్కరించారు.ఆ మురికి నీరు పెద్ద కాలువలోకి వెళ్లడానికి నూతన కాలువ పనులు పూజా కార్యక్రమంతో తక్షణమే పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు ఎమ్మెస్ జావిద్ వార్డు సభ్యులు ఏ ఎస్ హబీబ్ ఏపీ టూరిజం నెంబర్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటలోగ్యాప్ పొలం బడి"కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు మండలం ముడుపుల వేముల రైతు భరోసా కేంద్రం పరిధిలో కావలిపల్లి గ్రామంలో వేరుశనగ పంటలో నిర్వహించిన గ్యాప్ పొలం బడి కార్యక్రమానికి అన్నమయ్యా జిల్లా, జిల్లా వ్యవసాయధికారి బి. చంద్రా నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించి సాగు ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులను పొందవచ్చని రైతులకు తెలయజేశారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా వనరులకేంద్రం. ఏ.డి.ఏ మజీద్, సుచిత్ర (ఏ.ఒ). పీలేరు డివిజన్ ఏ.డి.ఏ వై.వి. రమణారావు. ఏ.ఓ లు రమాదేవి ,కరుణాకర్ రెడ్డి, రైతు భరోసా కేంద్రం చైర్మన్ మల్లికార్జున , రైతులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఎ.ఇ.ఓ లు నజీర్ , అల్తాఫ్ పాల్గొన్నారు.

బిసిల రక్షణ,సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం

జయహో బిసి కార్యక్రమంలో టీడీపీ జాతీయనేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ, బిసిలకు ప్రాతినిధ్యం వహించడానికి రాజ్యాధికారం కోసం అగ్ర తాంబూలం అందించింది, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుగారేనని,తర్వాత బిసిలకు సామాజిక పరంగా, ఆర్థికపరంగా ప్రాధాన్యత నిచ్చి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకుశ్రీకారం చుట్టింది చంద్రబాబేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.కలికిరి పట్టణంలోని హేమాచారి కల్యాణ మండపంలో జయహో బిసి కార్యక్రమం కలికిరి మండల బిసిఅధ్యక్షులు జనార్దన్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో కిషోర్‌కుమార్ ముఖ్య అతిథిగామాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో బిసిలపై దాడులు, వేధింపులతో అణగదొక్క బడుతున్నారన్నారు.34%ఉన్నరిజర్వేషన్లను కుదించి 24%చేసి ప్రాతినిధ్యం వహించే అవకాశం లేకుండా చేయడం దుర్మార్గమని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బిసిలరక్షణ,సంక్షేమంకోసంప్రత్యేకచట్టం తీసుకురావాలని,ఆ ఉద్దేశంతోనే చంద్రబాబు మేనిఫెస్టోలో పొందు పరచడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్,రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు వసంతల రాజా, మండల అధ్యక్షులు నిజాముద్దీన్,మండల ఉపాధ్యక్షులు వైజాగ్ బాష,వేంపల్లి అబ్దుల్ ఖాదర్, బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు ముంబై దుర్గా,మూర్తి,వాటర్ షెడ్ రవి, సహదేవ రెడ్డి, మాలతి, మున్వర్,సైపుల్లా,రహంతుల్లా,వేణుగోపాల్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైసిపి నుండి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

-రోజురోజుకు పీలేరు నియోజకవర్గంలో వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా వలసలు కొన సాగుతున్నాయి.కలికిరి మండలంలోని చీకటిపల్లి పంచాయతీ రంగనాధపురంలో బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన సమక్షంలో వైసిపి నుండి టీడీపీలోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలు తుంగ లో తొక్కి, వ్యవస్థలను అధోగతిపాలు పట్టించి, అధికారులకు పావులుగా వాడుకొని వాళ్ళ జీవితాలు సర్వనాశనం చేశారని మండిపడ్డారు. పార్టీని నమ్ము కొని వచ్చిన వారందరికి సమస్యలు పరిష్కరించడంతో పాటు, సముచిత స్థానం కల్పిస్తానని భరోసాఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి, తేజేశ్వర రెడ్డి, ద్వారక నాద రెడ్డి, వెంకటరమణారెడ్డి, నాగేంద్ర, రమేష్, మనోహర్, నాగయ్య, వేణుగోపాల్, పవన్, నాగార్జున, రెడ్డెప్ప,కృష్ణా రెడ్డి, సహదేవ రెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకట రమణా రెడ్డి,వినోద్, వెంకటేష్, నరసింహులు,సతీష్, వెంకటేష్, బాబులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

టీఎన్ఎస్ఎఫ్ ,తెలుగు యువత ఆధ్వర్యంలోఓటు నమోదు,ఓటు వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-పీలేరు: మై ఫస్ట్ ఓటు ఫర్ సీబీయన్ కార్యక్రమంలో భాగంగా పీలేరు పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, మార్గదర్శి డిగ్రీ కళాశాలలో ఓటు నమోదు,ఓటు వినియోగంపై టీఎన్ఎస్ఎఫ్ ,తెలుగు యువత ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి అబ్బారి చంద్ర బాబు నాయుడు,రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు యస్. ముబారక్,పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్టీఆర్ నఫీస్ లు మాట్లాడుతూ18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలన్నారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు గారి హయాంలో విద్యార్థి యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. 2019 నుంచి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి చేసిన అరాచక పాలన వల్ల వందలాది కంపెనీలు ఆంధ్ర రాష్ట్రం నుంచి వెనక్కి వెళిపోయిందన్నారు..ఓటర్లజాబితాలో తమపేర్లున్నాయోలేదో సరి చూసుకోవాలని సూచించారు. ఓటుమనజన్మహక్కు. ఖచ్చితంగా ఎన్నికల్లోఓటుహక్కునువినియోగించుకోండిఉద్యోగ,ఉపాధిఅవకాశాలు,నూతన పరిశ్రమలు తీసుకువచ్చే నాయకుడిని ఎన్నుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్తెలుగు యువతనాయకులుక్రాంతి, రెడ్డి ముని, సాధిక్,శ్రీనివాసులు,అబ్బుల్లా,శ్రీనాథ తదితరులుపాల్గొన్నారు.

ఎంపీ మిధున్ ను కలిసిన హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: రాజంపేట పార్లమెంట్ సభ్యులు యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని పంచాయతీరాజ్ అధ్యక్షుడు జిల్లా అభివృద్ధి మండలి సలహా సభ్యులు వైసిపి యువ నాయకులు అభివృద్ధి భాషా కలిశారు ఈ సందర్భంగా ఆయన ఎంపీతో పీలేరు అభివృద్ధి ప్రణాళిక ఎన్నికల వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రచారస్త్రాలపై ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు హబీబ్ తెలిపారు వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేయంగా పనిచేస్తుందని వైసిపి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు జరగనున్న ఎన్నికలలో ప్రచారాన్ని ముమ్మరం చేయాలని ఎంపీ సూచించినట్లు తెలిపారు.

రాజకీయ ప్రయోజనాలకే హిల్స్ లో భూములు కేటాయింపు :జయచంద్రారెడ్డి

విశాలాంధ్ర-బి.కొత్తకోట: వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రయోజనాలకోసం యాత్ర -2 పేరిట ఒక సినిమా తీసిన దర్శకుడు మహీ వి.రాఘవకు స్టూడియో నిర్మిం చడం కోసం ఆంధ్ర ఊటీగా పేరుగాంచిన హార్సిలీ హిల్స్ లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పనంగా దారా దత్తం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే ఆందోళన ఉధృతం చేసి న్యాయ పోరాటం చేయడానికి కూడా వెనుకాడే ప్రసక్తే లేదని తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి నేత దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా బుధవారం మొలకలచెరువులో టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఏకైక పర్యాటక ప్రాంతం హార్సిలీ హిల్స్ లోని 517/1 సర్వే నెంబర్లో రాజకీయ లబ్ధి కోసం ఓ డైరెక్టర్ తో సినిమా తీయించి అతనికి సొంత స్టూడియో నిర్మించుటకు కోట్ల రూపాయలు విలువ చేసే విలువైన భూమిని దారాదత్తం చేయాలని చూడడం దుర్మార్గమైన చర్యని ఉద్ఘాటించారు. అన్నమయ్య జిల్లాలోని చెప్పుకోదగ్గ పర్యాటక ప్రాంతం హార్సిలీ హిల్స్ ఒకటేనంటూ రాయలసీమపై మీకు అంత అభిమానం ఉంటే,అభివృద్ధి చేయాలని చిత్త శుద్ధి వుంటే హార్సిలీ హిల్స్ కొండ కింద భాగంలో తన సొంత భూమి అయిన ఏడున్నర ఎకరాలు లాంగ్ లీజుకు ఇస్తానని మీరు అక్కడ స్టూడియో నిర్మించుకొని మరింత మందికి డైరెక్టర్గా దర్శకులుగా శిక్షణ ఇవ్వచ్చు అన్నారు. గతంలో క్రీడాకారులకు శిక్షణ ఇప్పించాలని ఉద్దేశంతో ఆ భూమిని కూడా అప్పుడు 3.74 ఎకరాల స్థలాన్ని కేటాయించిందన్నారు.అది కూడా 1.60 లక్షలతో భూమి చదును చేసి చుట్టూరా ప్రహరీ గోడ నిర్మాణం పనులు కూడా జరిగాయన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పర్యాటకులు వేసవి విడిది కోసం ఇక్కడకు రావడంతో పాటు సందర్శకులు తాకిడి కూడా అధికంగా ఉంటుందన్నారు. ఇలాంటి ప్రదేశాన్ని కావాల్సినవారికి అందరికీ కట్ట పెడతా పోతే రాబోయే రోజుల్లో పర్యాటకులు మాత్రం సందర్శించడానికి ఏమి ఉండదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో టిడిపి అధినేత చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ జీవోను రద్దు చేసి వారిపై న్యాయ విచారణ జరిపిస్తామన్నారు.

రక్తం చిందిస్తున్న బ్యానర్లను తొలగించండి

విశాలాంధ్ర -పీలేరు : పీలేరు పట్టణంలో జాతీయ రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన బ్యానర్లు ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ఇష్టారాజ్యంగా వెలసిన ఫ్లెక్సీలతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు జరిగి రక్తం చిందించిన పరిస్థితి పీలేరు పట్టణం క్రాస్ రోడ్డు సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. నిబంధనలు మేరకు పంచాయతీ అనుమతి తీసుకుని ఏర్పాటు చేయాల్సిన ఫ్లెక్సీలు, బ్యానర్లు ఇష్టారాజ్యంగా వెలుస్తుండడం ఓవైపు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మరోవైపు ప్రమాదాలకు కారణమవుతున్నాయని బాధితులు, స్థానికులు ప్రభుత్వ యంత్రాంగంపై పెదవిరుస్తున్నారు. ఇకనైనా అక్రమంగా వెలసిన బ్యానర్లను వెంటనే తొలగించి ఏర్పాటు చేసిన వారికి తగిన జరిమానా విధించాలని ప్రజలు కోరుతున్నారు.

దేశ సమగ్రత, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే



విశాలాంధ్ర-మదనపల్లి : రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె రూరల్ మండలం కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో ఎస్. రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం కాశీరావుపేటలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె నియోజ కవర్గం సెంటిమెంట్ దేవుడుగా ఖ్యాతి గాంచిన కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత వైభవాన్ని సాధించడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయి వైఎస్ షర్మిలమ్మ ముందుకు రావడం శుభపరిణామం అన్నారు ఈ కార్యక్రమంలో మదనపల్లె మండల అధ్యక్షులు వై. సురేంద్ర రెడ్డి, ఓబిసి అధ్యక్షులు చల్లా నాని, నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్, జిల్లా జనరల్ సెక్రెటరీ వి. వెంకటరమణ, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే. బాషా, మాజీ సర్పంచ్ అక్కులప్ప, రవీంద్ర మహమ్మద్ పీర్, పాలెటి, పట్టణ మహిళ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, మహమ్మద్ అలీ, సయ్యద్, ఖాసీం, షమీర్, నాగరాజు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులకు న్యాయం కోసం కృషి

ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి జ్యోతి

విశాలాంధ్ర -మైలవరం : అస్సోసియేటెడ్ సిమెంట్ కంపిని కీ భూములు ఇచ్చి నష్టపోతున్న రైతులకు న్యాయం కోసం టీడీపీ కృషి చేస్తుందని జమ్మలమడుగు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సతీమణి జ్యోతి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని గొల్లపల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ సతీమణి జ్యోతి, వద్దిరాల మాజీ ఎంపిటిసి నరసింహులు మాట్లాడుతూ ఎసిసి భూ బాధిత రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారం లోకి రాగానే రైతులందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారని,మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బిడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటు లోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు.జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, సూర్య పెద్దిరాజు,క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, మల్లెల రవీంద్ర రెడ్డి,నీలికంఠ రెడ్డి,రెగడిపల్లె నారాయణ రెడ్డి,లావణ్య,రాధ, ముంతాజ్ బేగం, నరసింహులు, సుదర్శన్ రెడ్డి, సుధీర్, పెద్దిరెడ్డి, పాములేటి, భాస్కర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, హోజువల్లి,బ్యాంకు నరసింహులు,దినేష్,జయన్న, శివరాం రెడ్డి, వెంకటేష్, లక్ష్మణ్ నాయుడు, శ్రీనివాస నాయుడు, వెంకట ప్రసాద్ నారాయణరెడ్డి, రవికుమార్ నాయుడు, రవీంద్ర, చెంగయ్య, ఆంజనేయులు, రాముడు, రంగనాయకులు,అంకాల్, బాలరాజు, భాస్కర్, హరి, రాజారెడ్డి, కృష్ణయ్య, పెద్ద సంజీవ, లక్ష్మయ్య, భాస్కర్ రెడ్డి,వెంకటేష్ నాయుడు, అంకాల్, వెంకట శివుడు, వెంకటరాముడు, ఆచారి, దాసి, మొదలైన వారు పాల్గొన్నారు.

టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం:భూపేష్‌రెడ్డి

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం మండలంలోని టి.అనంతపురం గ్రామంలో బుధవారం బాబుష్యూరిటీ భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేదేపా శ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి తిరుగుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని, సంక్షేమం పేరుతో కొంతమందికి మాత్రమే పథకాలు అందజేస్తూ దోపిడీకి తెరలేపారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాష్ట్రంలో అధిక ధరలతో అవినీతి పాలనతో అభివృద్ధి అనేది లేకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని వివరించారు. కావున ప్రజలు గమనించి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్ధిని గెలిపించాలని కోరారు. ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అబద్ధాల మాటలను నమ్మి ఓటు వేస్తే తమ సొంత ఆస్తులను కూడ పోగొట్టుకొని జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో 10కుటుంబాలు ఆయన సమక్షంలో పార్టీలోకి చేరడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నన్ను నమ్మి నా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, తిమ్మాపురం బాబుల్‌రెడ్డి, గోరుశెట్టి బాబు, చామల పద్మజ, హరిమోహన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమర వీరులకు నివాళులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బ్లాక్ డే సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించారు. పుల్వామా దాడిలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ తెలిపారు. పుల్వామా దాడికి ఐదేళ్లు పూర్తి అయిందని, ఉగ్ర ఘాతుకానికి 40మంది సైనికులు బలైన రోజు ఈ సందర్భంగా కళాశాల ఎన్సీసి మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల నుంచి గాంధీ రోడ్డు మీదుగా ర్యాలీగా వెళ్లి పుల్వామా దాడిలో జరిగిన అమరవీరుల త్యాగాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ నినాదాలు చేశారు. జై జవాన్ జైకిసాన్ అంటూ నినాదాలతో ర్యాలీగా అమరువీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరిశంకర్, దావీదు, మౌనయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రరెడ్డికి ఘన నివాళులు

విశాలాంధ్ర -ఓబులవారిపల్లి : అయ్యవు రెడ్డి పల్లి ఉపసర్పంచ్ కౌలూరి మధుసూదన్ రెడ్డి తండ్రి కౌలూరి రామచంద్రా రెడ్డికి ముక్కా రుపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానంద రెడ్డి తనయుడు, యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. మండల పరిధిలోని మంగంపేట పంచాయతీలో గల అయ్యవురెడ్డిపల్లిలో కౌలూరి రామచంద్ర రెడ్డికి దశదినకర్మలను ఆయన కుమారుడు కౌలూరి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిం చారు. రామచంద్రారెడ్డికి నివాళులు అర్పించిన వారిలో కౌలూరి నారాయణరెడ్డి, యానది రెడ్డి, చిన్న, తేజ, రాజేష్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, దేవా, సర్పంచ్ ఆరవ శ్రీధర్, పోలసాని కిరణ్ కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త కోడూరులో నూతనంగా బ్రాహ్మణ సేవా సంఘం (రైల్వేకోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లి) వారి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్యుల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులకు బ్రాహ్మణ సేవా సంఘం వారు, అర్చకులు భక్తిశ్రద్ధలతో ఘన స్వాగ తం పలికారు.బుధవారం విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవోపేతంగా కొనసాగింది. మధ్యాహ్నం అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు.శంకర మఠం నిర్మాణానికి సహకరించిన దాతలకు, జీవిత చందాదారులకు, సంఘం మాజీ అధ్యక్షులకు మధ్యాహ్నం రెండు గంటలకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి అభినందించారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పార్టీల కతీతంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం:టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని తెలుగుదేశంపార్టీ మహిళా నాయకురాలు దుద్యాల అనితదీప్తి పేర్కొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీ సాయిడిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం వేసే ఓటు గురించి ఒక్క క్షణం ఆలోచించాలన్నారు. ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించే వారికే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలలోకి వచ్చే వారిని ఓడించాలన్నారు. సమర్థులైన పాలకులను ఎన్నుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. విద్యార్థులకు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల గురించి విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలోని రాయవరం గ్రామ పంచాయతీ ఎగువ జంగం పల్లెలో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. నూతనంగా దాతలు మరియు గ్రామస్తుల సహకారంతో ఆలయం నిర్మించినట్లు తెలిపారు. ధ్వజ స్తంభాన్ని అదే గ్రామ పంచాయతీకి చెందిన కృష్ణమోహన్ రెడ్డి అందజేసినట్లు తెలిపారు. ఈ ధ్వజ స్తంభాన్ని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రతిష్టించేందుకు సీత,రామ,లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను సంతోష్ మరియు గ్రామస్తుల ఆర్థిక సహాయంతో తీసుకొచ్చి నీటిలో ఉంచినట్లు తెలిపారు. ఈ విగ్రహాలను ఏప్రిల్ నెలలో ఆలయంలో ప్రతిష్టించనునట్లు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఎంపీటీసీ కదిరిచేరమని రెడ్డమ్మ 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయవరం ఎంపీటీసీ రెడ్డమ్మ, జంగం సంఘం అధ్యక్షుడు శివ బాలయ్య పాల్గొన్నారు.

ఐఐటి, జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో మెరిసిన బీరం విద్యార్థులు

విశాలాంధ్ర-చెన్నూరు : జేఈఈ మెయిన్స్- 2024 ఫలితాల్లో బీరం జూనియర్ కళాశాల విద్యార్థులు అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజయ దంకా మోగించి 99 శాతానికి పైగా నలుగురు విద్యార్థులు,98 శాతానికి పైగా ఆరుగురు విద్యార్థులు,95 శాతానికి పైగా 11 విద్యార్థులు, 90శాతానికి పైగా 17 మంది విద్యార్థులు పర్సంటైల్ సాధించారు. బీరం విద్యా కుసుమాలైన వి సాత్విక- 99.62, పి. లక్ష్మీ గణేష్ - 99.51, జి. నాగ దత్తేశ్వర కుమార్- 99.32, పి. కేదార్నాథ్ - 99.13, సి.విష్ణువర్ధన్-98.40, పి. లక్ష్మీ భావన -98.00, పి. ప్రియ దీపిక- 97.01, ఎన్. అఖిల్ కుమార్ - 97.01, సి. హరి ధనుష్ - 95.61, కె.సుమంత్ రెడ్డి- 95.34, బి. సాయి తేజ రెడ్డి - 95.12 పర్సంటైల్ తో ఆల్ ఇండియా స్థాయిలో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. ఈ విజయోత్సాహంలో కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ కళాశాల స్థాపించిన అతి తక్కువ కాలంలోనే మొదటి బ్యాచ్ తోనే ర్యాంకులు సాధించడమే కాకుండా, రెండవ బ్యాచ్ లో కూడా ర్యాంకులు సాధించి,భవిష్యత్తులో కూడా ఇలా ర్యాంకుల పరంపర కొనసాగుతుందని తమ ఆశా భావాన్ని వ్యక్తం చేసి విద్యార్థు లను ,అధ్యాపకులను అభినందించారు. మరియు బీరం కళాశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో ప్రతిష్ఠాత్మకమైన ఎన్ఐటి, ఐఐటీలో సీట్లు సాధిస్తారని, బీరం కళాశాల ఐఐటి, నీట్ ర్యాంకులకు బ్రాండ్ గా మారిందని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. బీరం కళాశాల అత్యున్నతమైన విద్యా ప్రమాణాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఇప్పుడు మన కడప నగరంలో కూడా బ్రాంచ్ ను స్థాపించామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. మరియు విద్యార్థులను అభినం దించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపాల్ హేమచందర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఇటువంటి అత్యున్నత విజయాలు సాధించడానికి మా విద్యా సంస్థల్లో అవలంబిస్తున్నటువంటి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం హై స్కూల్ స్థాయి నుండే ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు ముందస్తు స్థాయిలో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని దాని కారణంగానే ఇంత గొప్ప ఉన్నత ర్యాంకులు సాధించగలుగుతున్నామని వారు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర వార్త ఎఫెక్ట్

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లె పంచాయతీ వాయిలుడ్ బిడికిలో గత ఎనిమిది నెలలుగా త్రాగునీటి సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు అదే గ్రామానికి చెందిన కొందరు యువకుల ద్వారా సమాచారం తెలియడంతో సోమవారం విశాలాంధ్ర ప్రతినిధి ప్రత్యేక కథనం ప్రచురించడంతో సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికా రులు పంచాయతీ సిబ్బంది స్పందించి బోరు,మోటారుకు మరమ్మతులు చేయించి గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బుధవారం త్రాగునీటిని అందించారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం

విశాలాంధ్ర-పులివెందుల: రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమని ఎంవిఐ బివి ప్రసాద్ అన్నారు. స్థానిక మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు కార్యాలయంలో 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని బుధారం ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి స్థానిక చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఆర్టీసీ, ప్రైవేటు వాహనాల డ్రైవర్లు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవరుకు ఏకాగ్రత ఎంతో అవసరమన్నారు. అలాగే ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకునే అవకాశం ఉందన్నారు. అధికలోడు ప్రయాణం, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ అలాగే మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ ఇవన్నీ చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించాలని కోరారు.

ఆర్థిక బకాయిల సాధనకు ఉద్యమ బాట

రాజంపేట ఏపి జెఏసి చైర్మన్

విశాలాంధ్ర -రాజంపేట: ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక,పెన్షనర్ల కు చెల్లించాల్సిన డిఎ, పిఆర్‌సి, సరెండర్ లీవ్ ఏపిజిఎల్ఐ పిఎఫ్ మెడికల్ రీయింబర్స్మెంట్ తదితర బకాయిల సాధనకు పోరు బాటకు సిద్ధమైనట్లు జెఎసి చైర్మన్ యస్.వెంకట రమణ తెలిపారు.ఈ మేరకు జెఎసి కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ రాజంపేట లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా జెఎసి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి కుమార్,రమణయ్య, ఆదినారాయణలతో పాటు రాజంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులతో, ప్రభుత్వ ఆసుపత్రి,మునిసిపాలిటీ సిబ్బంది తో కలిసి నిరసన వ్యక్తం చేశారు.అనేక ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వం లో చలనం లేదని విమర్శించారం.ఉద్యోగులను పట్టించుకోకండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తోందని అన్నారు.సుమారుగా 23 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సుమలత, లక్ష్మమ్మ,ఆది లక్ష్మీ, హైమావతి,సరిత తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఏపియన్ జీవో, ఏపి జెఏసి మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్సనర్స్, ఐక్యకార్యాచరణ సమితి పిలుపు మేరకు బుధవారం నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమంలో మైదుకూరు తహసీల్దార్ కార్యాలయంలో మైదుకూరు తాలూకా ఏపియన్ జీవో అధ్యక్షులు గజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య, అసోసియేటెడ్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి లక్కినేని బాబు, నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలనుండి ఉద్యోగులకు రావలసిన డిమాండ్స్ గురించి తెలియజేశారు. మైదుకూరు తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. 12వ పే రివిజన్ కమిషన్ అమలు చేయాలి. జిపిఎఫ్, ఏపిజి ఎల్ ఐ, డిఏ, పిఆర్ సి ఏరియర్స్. ఓపిఎస్ అమలు చేయడం, పింఛన్ దారులకు అడిషనల్ క్వాంటాం పెంచాలని, కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని 11 వ పిఆర్ సి ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని, ఈహెచ్ ఎస్ అన్ని నెట్ వర్క్ హాస్పిటల్ లో నగదు రహిత వైద్యం అందించాలని, చంద్రమౌళి, రాఘవయ్య లు తెలిపారు. పై డిమాండ్స్ అన్ని కూడ ముఖ్యమంత్రి చొరవ చూపి పరిష్క రించాలని వారు కోరారు. ఆలా కానీ పక్షంలో 20వ తేదీన జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తామని,27 వ తేదీన ఛలో విజయవాడలో ర్యాలీ ధర్నా చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు తాలూకా అధ్యక్షు లు కార్యదర్శితో పాటు కార్యవర్గ సభ్యులు పెంచల్ రెడ్డి, రాజన్న, రామగుప్తా, ఆన్సర్ బాషా, ఏపియన్ జీవో సభ్యులు, తహసీల్దార్ కార్యాలయంలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-రాజంపేట : రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీ చైర్మన్, వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు. బుధవారం పురపాలక కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ రాంబాబు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్నాథరెడ్డి, పోలా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలోనూ, సచివాలయాల పరిధిలోనూ వైద్య సిబ్బందిచే ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం ప్రజలకు ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు డొంక సురేష్, న్యామతుల్లా, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోఫియా ఫాతిమా ఖానమ్‌కు జెఈఈలో 97 పర్సంటైల్

విశాలాంధ్ర-కడప: కడప నగరానికి చెందిన ఎక్సెల్ కంప్యూటర్స్ అధినేత పఠాన్ ఫైరోజ్ ఖాన్ కుమార్తె పి.సోఫియా ఫాతిమా ఖానమ్ జేఈఈ మెయిన్స్ నందు 97 పర్సంటైల్ సాధించింది. సాధారణంగా ఎంపీసీ విద్యార్థులు జేఈఈ పరీక్షలలో తమ ప్రతిభను కనబరుస్తారు. కానీ సోఫియా ఫాతిమా ఖానమ్ ఇంటర్మీడియట్ బైపిసి విద్యార్థిని .నగరంలోని ఆకాష్ బైజుస్ విద్యార్థి అయిన సోఫియా తన తొలి ప్రయత్నంలోనే 97 పర్సంటైల్ సాధించడం విశేషమని చెప్పవచ్చు. ఆమెను ఆకాష్ బైజుస్ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ కుమార్, కడప ఆకాష్ బైజూస్ బ్రాంచ్ హెడ్ మీరావలి బుధవారం ప్రత్యేకంగా మెమొంటో అందజేసి, స్వీట్ లు తినిపించి అభినందించారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరిగి ఉంటేనే ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నా రు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మెన్ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నేటి నుంచి నిర్వహించే ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటగా అమ్మవారిశాలలో పూజలు నిర్వహించి అనంతరం రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నానని, ఈ ప్రచారానికి ప్రజలు పాల్గొని ఆశీర్వదించాలని అన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో తాను మూడవ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తన వల్ల మేలు జరిగిన ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రచారంలో కలిసి రావాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వాటి వల్ల ప్రజలకు మేలును ప్రజలకు వివరిస్తానని అన్నారు. తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు అడుగుతుంటే ప్రతిపక్ష టీడీపీ తనపై విశప్రచారంతో ఓటు అడిగేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, సీఎస్ ఖాజా, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి పాల్గొన్నారు.

నేడు రేకులకుంట హాజరౌతున్న ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని రేకులకుంట గ్రామ పంచాయతీలోని రాణిబాయి గంగమ్మ తల్లి దేవస్థానం ఆలయ పునర్నిర్మాణం భూమిపూజ మహోత్సవానికి ప్రజాప్రతినిధులు ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి హాజరౌతారు. వారి ఆశీస్సులతో ప్రభుత్వం వారు దేవదాయ శాఖ నుండి సీజీఎఫ్ నిధుల ద్వారా మరియు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఆర్థిక సహాయ సహకారముల తో దాదాపు 2కోట్ల రూపాయల అంచనాతో రేకులకుంట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ దాణిబావి గంగమ్మ తల్లి దేవస్థానం ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం జరుగుతుంది. అనంతరం మైదుకూరు నియోజికవర్గ వైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభ నేడు నిర్వహించడం జరుగుతుంది.

ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించిన చైర్మన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికకు తాజాగా సమకూరిన 9 ఎలక్ట్రిక్ ఆటోలను బుధవారం మున్సి పల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని 9 వార్డు సచివాలయాల పరిధిలో చెత్తసేకరణకు వీలుగా ఇవి ఉపకరిస్తాయని చైర్మన్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ, కమీషనర్ రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పె క్టర్ మధు కుమార్, ఆర్ఓ గంగిరెడ్డి, మేనేజర్ పుల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ దాశరథి, ఏఈ సురేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రాంతంలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక మెయిన్ పాఠశాల ఆవరణంలో చదువుల తల్లి సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షరాభ్యాసం గావించారు. విగ్రహదాతలు మంజుల శ్రీనివాసులు, మంజుల పద్మావతి దంపతులు హాజరై విద్యార్థులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు వై.రమణా రెడ్డి విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, పలకలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సుబ్బిరెడ్డి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు లీలావతమ్మ, సర్వేశ్వరి, సుధారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలోని రాజు హై స్కూల్‌లో వసంతం పంచమి సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి పిల్లలందరి చేత పుష్పాలు తో అమ్మవారిని పూజించి సరస్వతి దేవి శ్లోకం పిల్లలచేత చెప్పించారు. తల్లిదండ్రులచే అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితుని సమక్షంలో పిల్లలకు తల్లిదండ్రులచే, గురువులచే ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రఘురామ రాజు ,హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు మోహన్ రెడ్డి, అకడమిక్ ఇంచార్జ్ శేషారెడ్డి, లోయర్ సెక్షన్ ఇంచార్జ్ హబీబ్, సుబ్బారెడ్డి మహిళా ఉపాధ్యాయులు సోనీ, రతి, చంద్రకళ, చందన, భారతి పాల్గొన్నారు.